క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నుంచి జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు బుధవానం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తాతానగర్, ఏరియా ఆస్పత్రి, మీనానగర్, పాత శిల్ప హోటల్ ఏరియా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే సమావేశం

ఆలేరు: పట్టణ కేంద్రంలోని ఓ హోటల్‌లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మంగళవారం మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు, జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఆశావహులపై చర్చలు జరిగినట్లు సమాచారం.

ఎన్నికలకు సిద్ధం కావాలి

తుర్కపల్లి : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణ, వల్లపు,భగవంతుడు, మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, గుంటిపల్లి సత్తయ్య, సత్యనారాయణ, భూమయ్య,పెద్దులు, హరి, యాదగిరి, మల్లయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగం సంఘం భవనంలో మంగళవారం పెన్షనర్స్ సంఘం భువనగిరి యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడూరు కిష్టయ్య, కార్యదర్శిగా మాటూరి చంద్రయ్య, కోశాధికారిగా డి ఆగయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా భువనగిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎండీ దావుద్ అలీ, పి శోభరాణి, జాయింట్ సెక్రటరీగా ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సింహస్వామి, ప్రచార కార్యదర్శిగా మచ్చ ఆంజనేయులు, కౌన్సలర్లుగా సత్యనారాయణరెడ్డి, రవీందర్, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. సమావేశంలో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, రేఖల అనంద్, ఎన్నికల అధికారి నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ :పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియానికి కేటాయించిన స్థలాన్ని కాపాడాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశా రు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌రెడ్డి, మల్లేష్, ప్రకాష్, జగదీష్, శేఖర్, మల్లేష్,శివకుమార్, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడు లతీఫ్‌కు నివాళి

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు లతీఫ్ సంతాప సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, కల్లూరి మల్లేశం, బబ్బూరి శ్రీధర్, సీస కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు ముత్యాలు, ఇమామ్ పాషా, శ్రీను, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరి ఓమ్‌కు..

భువనగిరి: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాయ్‌బరేలిలో కాంగ్రెస్ కార్యకర్త హరిఓమ్ హత్య చేయడాన్ని నిరసిస్తూ ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రిన్సిచౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు గోల్లపల్లి వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మసూద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమోద్‌కుమార్, జహంగీర్, షపీక్ అహ్మద్, పడిగెల ప్రదీప్, బాలరాజ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ తల్లి వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం పలువురు నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పొన్నబోయిన రమేష్, తీగల దయాకర్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీను, సంతోష్‌రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం

- పోచంపల్లి మండలంలో 32 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- త్వరలో ప్రారంభించేందుకు అధికారుల కసరత్తు
- 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా



గౌస్‌కొండలో వరి పంటకోస్తున్న యంత్రం



గౌస్‌కొండ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసిన రైతులు

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా వరి కోతలు మొదలయ్యాయి. అధికారులు కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో వరికోత మిషన్లకు డిమాండ్ ఏర్పడింది. చైన్ వరికోత యంత్రాలకు గంటలకు రూ.3,200, టైర్ల యంత్రానికి రూ.2600 చెల్లిస్తున్నారు. కోసిన వరి ధాన్యాన్ని ట్రాక్టర్‌లలో తీసుకొచ్చి ఆయా కేంద్రాలకు తరలించి ఆరబెడుతున్నారు.

32 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఈ సారి మండలంలో 32 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోచంపల్లి పీఏసీఎస్ పరిధిలో పోచంపల్లి, సీతావానిగూడెం, నారాయణగిరి, మద్దివానిగూడెం, అబ్దుల్లానగర్, గౌస్‌కొండ, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, దంతూర్, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం. భీమనపల్లి, కనుముకుల, రేగులగూడెం గ్రామాల్లో 14 సెంటర్లను ఏర్పాటు చేశారు. జూలూరు పీఏసీఎస్ పరిధిలో దేశ్‌ముఖి, పిలాయిపల్లి, పెద్దగూడెం, జూలూరు, అలీనగర్, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాలలో 7 సెంటర్లు ఏర్పాటు చేయగా, ఐకేపీ ఆధ్వర్యంలో వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, పెద్దగూడెం, రాంలింగంపల్లి, సల్లోనిగూడెం, శివారెడ్డిగూడెం, గౌస్‌కొండ, మెహర్‌నగర్, ఇంద్రియాల, జగత్‌పల్లి, జంగంవారిగూడెం, మామిళ్లగూడెం గ్రామాల్లో 11 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

మండలంలో వానా కాలం సీజనల్‌లో 30వేల ఎకరాలలో వరిసాగు చేశారు. 90 శాతం రైతులు దొడ్డురకాలను సాగుచేయగా బోర్లు, బావుల కింద 10శాతం సన్నరకాలను సాగు చేశారు. మండల వ్యాప్తంగా 6.50 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకను గుణంగానే సెంటర్లను పెంచడంతో పాటు కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ప్యాడీక్లీనర్, తేమశాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటలు సిద్ధం చేశారు. గన్నీబ్యాగులు, కాంటాలు, హామాలీలను సమకూరుస్తున్నారు.

కేంద్రాలను ప్రారంభించాలి



నాలుగున్నర ఎకరాల వరిసాగు చేశాను. వరి పచ్చగా ఉండగానే దోమపోటు రోగాలు వస్తున్నాయి. ఎన్ని మందులు కొట్టిన తగ్గడం లేదు. పంట దిగుబడి తగ్గుతుందని భయంతో ముందుగానే వరి కోయించాను. వరికోత యంత్రానికి గంటలకు రూ.32 వందలు, ట్రాక్టర్ కిరాయికి రూ.12వందలు, ఒక్కో పట్టాకు రూ.25లు చెల్లించాను. త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.

– దుబ్బాక కిష్టయ్య, గౌస్‌కొండ

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



ఆలేరు : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆలేరు: ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయం వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో లక్ష్మీగణపతి కుబేర హోమం, 108 కలశాలతో స్వామివారికి అభిషేకం, అలంకరణ, పుష్పార్చన, పల్లకి సేవ, మహాహారతి పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, సాయిబాబా దేవాలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొట్ల పరమేశ్వర్, వైస్ చైర్మన్ కామిటికారి అశోక్, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్, ఇతర ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్,కొలుపుల హరినాథ్, సరాబు సంతోష్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నీలం వెంకటస్వామి, పద్మ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

రాజాపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు బింగి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి అన్నారు. మంగళవారం మండలంలోని చల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ అధ్యక్షుడు గంగు జలందర్ రెడ్డి, ఉచ్చేంతల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు కేఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచెర్ల రామచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేశ్వరం సిద్దులు, సుధాకర్, గణేష్, శ్రీపతి శ్రీనివాసరెడ్డి, గంగు రామచంద్రారెడ్డి, శేఖర్, పెంట దశరథ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

యాదగిరిగుట్ట: ఫంక్షన్ హాస్ నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ భాస్కర్ అన్నారు. పట్టణంలోని పాతగుట్టలోని ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్ల వివాహాలు ఫంక్షన్ హాల్స్‌లో చేస్తే యాజమానులపై పోక్సో యాక్టు పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఫంక్షన్ హాల్‌లో ఆదార్ జీరాక్స్, మొబైల్ నంబర్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు. అనుమానస్పద వ్యక్తులకు ఫంక్షన్ హాల్స్ ఇవ్వరాదన్నారు. ఫంక్షన్ హాల్స్‌లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని వాటి బ్యాక్ ఆఫ్ 30 రోజులుగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



భువనగిరి : వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధికారులు



ఆలేరు : వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

భువనగిరి : భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రామలింగం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరు: ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్‌మోహన్, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



చౌటుప్పల్ : విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ జరిగిన దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి, ప్రతినిధులు ఊడుగు శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, వేణు, రమేష్, పరమేష్, భిక్షమయ్య, శ్రీకాంత్, శేఖర్, స్వాతి, జ్యోతి, రాఘవేంద్ర, జంగయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి ప్రయత్నం చేయడం దారుణమని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బోయ రాములు ఒక ప్రకటనలో ఖండించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని ఖండించాలి

భువనగిరి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అన్నంపట్ల కృష్ణ, దుబ్బ లింగం, బర్రె జహంగీర్, బట్టు రాంచంద్రయ్య, సిరువంగ శివలింగం, శ్రీనివాస్, దేవేందర్, దుబ్బ రామకృష్ణ, రమేష్, చందు పాల్గొన్నారు.

ఆలేరు: సుప్రీంకోర్టు న్యాయమూర్తి బీఆర్.గవాయ్‌పై దాడి చేయడం తగదని సీపీఎం జిల్లా నాయకుడు ఎంఏ.ఇక్బాల్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

యాదగిరిగుట్ట: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యాదగిరిగుట్ట పట్టణంలో ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, మంద శంకర్ మాదిగ, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, పులేపాక అంబేద్కర్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న సీఐ రమేష్

భువనగిరి: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని పట్టణ సీఐ రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, మద్యానికి బానిస కావొద్దన్నారు. అపరిచిత వ్యక్తుల పోన్‌కాల్స్ కు స్పందించొద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రాచకొండ వెంకన్న, మా పల్లె శంకర్, మందుల కృష్ణ, ఎండీ జహంగీర్, కిట్టు, రాములు, నరేందర్, శంకర్, లింగస్వామి, సిద్దులు, సంధ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

భువనగిరి : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని హుస్నేనాబాద్‌లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భువనగిరి పశువైద్యశాల ఏడీ డాక్టర్ గోపిరెడ్డి, పాల సంఘం చైర్మన్ తుమ్మేటి మల్లయ్య, కార్యదర్శి సతీష్, డాక్టర్ ప్రత్యూష,సురేష్, శ్రీశైలం, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

వలిగొండ : మండలంలోని కంచెనపెల్లి గ్రామ పరిధిలోని మాదవనగర్‌లో నిర్మించిన శివాలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాదు మల్లారెడ్డి, సాయిరెడ్డి, జంగారెడ్డి, సామా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో భారీ వర్షం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. రహదారులపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్‌లో పాత గ్రామపంచాయతీ మడిగెల సెల్లార్‌లో ఉన్న కూరగాయల దుకాణాలు పూర్తిగా మునిగిపోయాయి. వరద దుకాణాల్లోకి చేరడంతో నిల్వ ఉన్న కూరగాయలు పూర్తిగా నీటిలో కూరుకుపోయాయి. సర్వీస్‌రోడ్లపై ఎక్కడికక్కడ నీరు నిలిచింది.



కూరగాయల దుకాణాల్లో నిలిచిన వర్షపు నీరు

వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



యాదగిరిగుట్ట: ఉల్లాస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు



చౌటుప్పల్ : శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈఓ గురువారావు



అడ్డగూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకరయ్య



రామన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు

యాదగిరిగుట్ట: నిరక్షరాస్యులైన అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే నవ భారత్ సాక్షరత కార్యక్రమ లక్ష్యమని జిల్లా కో ఆర్డినేటర్ రమణ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో మంగళవారం నవ భారత్ సాక్షరత కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు ఉల్లాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.శరత్ యామిని, ఎంపీడీఓ నవీన్ కుమార్, డీఆర్‌పీలు జి.సైదారావు, జి.శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలి

చౌటుప్పల్ : వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలని ఎంఈఓ గురువారావు అన్నారు. నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మండలస్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్వరూపారాణి, ఆర్‌పీలు ఎం.యాదయ్య, పి.రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ భారత్ సాక్షరతను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): నవ భారత్ సాక్షరతను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కొత్త మహాదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ స్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మహిళలందరినీ అక్షరాస్యులను చేయడమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీఓ ఆవుల రాములు అన్నారు. మంగళవారం నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, వీఓఏలకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి గవ్వా జ్యోతి రిసోర్స్ పర్సన్లు ఉయ్యాల భిక్షమయ్య, కొత్త కోటేశ్వర్, బొడ్డుపల్లి రాములు, పాల్వంచ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : నిరక్షరాస్యులంఖను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీఓఏ నవ భారత్ సాక్షరత్ ఉల్లాస్ కార్యక్రమాన్ని ఎంఈఓ సబితా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు వెంకట్రాది, ఎల్‌డీఏ కాంత్రి కుమార్, ఆర్పీలు మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీం ఆశయసాధనకు కృషిచేయాలి



మోత్కూరు : కుమురం భీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



రాజాపేట : కుమురం భీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

మోత్కూరు : కుమురం భీం ఆశయసాధనకు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద కొమురంబీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల నాయకులు మర్రి కమల్‌నాథ్, మొరిగాల వెంకన్న, మర్రి ఆనందం, బోయిని ఉప్పలయ్య, బోడ సోమనర్సయ్య, తాడూరి లక్ష్మీనర్సయ్య, ఎర్రవెల్లి స్వామి, బుర్ర కృష్ణ, మల్లయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల పరిషత్ కార్యాలయంలో కుమురం భీం వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, సూపరిండెంటు ఇన్నారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్, ఉమేష్ పాల్గొన్నారు.

గుండాల : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కుమురం భీం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు మునావర్, మధు, హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ, ఈజీఎస్ సిబ్బంది సోమయ్య, పల్లవి, సిబ్బంది శ్రీకాంత్, నరేష్, యాదగిరి పలువురు అధికారులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

ఆత్మకూరు(ఎం): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సీపీఎం పోటీ చేస్తుందన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. సీపీఎం జిల్లా నాయకుడు వంటిపెంటి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు తుమ్మల సత్యనారాయణరెడ్డి, స్వామి, చెరుకు మల్లేశం, మల్లెల శ్రీశైలం, కందడి వెంకట్‌రెడ్డి, బాషబోయిన రాములు, ఎర్కల పాపయ్య, పొనగాని భిక్షపతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మోటకొండూరు : చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్టు భార్గవి, నిఖిత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సాధికారత, సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళ చట్టాలు, లింగ సమన్వయం, మహిళా సాధికరత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమలో సఖి కేస్ వర్కర్స్ రమాదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి నర్సయ్య పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విజయ్‌కుమార్

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇండియన్ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం సైకో మెట్రిక్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇండియన్ లిటరసీ ప్రాజెక్టు సీజీ గైడ్ ఎ. విజయ్‌కుమార్, హెచ్‌ఎం కె. శ్రీనువాసరావు, ఉపాధ్యాయులు వెంకట్, విజయ్‌కుమార్‌రెడ్డి, షమీమ్ శేఖర్, నాగమల్లు, విజయ్ పాల్గొన్నారు.

నగర సంకీర్తన



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అచల పరిపూర్ణానంద సత్సంగ ఆశ్రమం వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో స్వామివారి మేలుకొలుపు, అఖండ దీపారాధన, శ్రీ గురు గీతాపారాయణం, ధ్వజారోహణం, భజన కీర్తనలతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమం గౌరవ సలహాదారుడు దోర్నాల నర్సింహ, అధ్యక్షుడు నర్సింహ, ఉపాధ్యక్షుడు కొంగరి బాల్‌నర్సింహ, కార్యదర్శి కొంగరి ఇస్తారి, చిక్క విష్ణు, విడెం చక్రపాణి, బడుగు మహేశ్, కర్నాటి రాంచంద్రం, చిక్క యాదగిరి, రుద్ర శ్రీశైలం పలువురు నాయకులు పాల్గొన్నారు.

కుమ్మర కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలి

రామన్నపేట : కుమ్మర కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతరావు, ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్,ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం అన్నారు. మంగళవారం వెల్లంకిలో జరిగిన కుమ్మర సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. యువత విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పూస్కూరి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పూస్కూరి శ్రీను గౌరవాధ్యక్షుడిగా పూస్కూరి శంకరయ్య, గౌరవ సలహాదారులుగా ముత్యాల కిష్టయ్య ఉపాధ్యక్షుడిగా పూస్కూరి నాగరాజు, కోశాధికారిగా మాసంపల్లి వెంకటేష్ సహాయ కార్యదర్శిగా ఊట్కూరి శివాజీ, సభ్యులుగా పూస్కూరి అంజయ్య దొమ్మాటి భిక్షం, కృష్ణమూర్తి, స్వామి, రాములు, రవికుమార్, నర్సింహ, రమేష్, యాదయ్య, శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రవీన్ కుమార్ బొడ్డుపల్లి సైదుల పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బోనంకూర మల్లేష్

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల కు చెందిన బోనంకూర మల్లేష్‌ను కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇటీవల భువనగిరిలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ల అమలుపై కుట్ర

వలిగొండ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా రెడ్డి సంఘం నేతలు కుట్ర చేస్తున్నారని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని తౌర్రూర్ చౌరస్తా వద్ద మంగళవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా రెడ్డి సంఘం నేతలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గర్దాసు నరసింహ, సుబ్బ దానయ్య,ఎల్లంకి మహేష్,పల్లెర్ల రామచందర్ మాదిగ, సుద్దాల సాయికుమార్, కొండూరు సత్తయ్య, రాధారపు మల్లేశం, నవీన్, నరసింహ పాల్గొన్నారు.